# వివేకనందలో బోనాల సంబరాలు..



మెట్ పల్లి జులై 05 (వుదయం విలేఖరి) ఆషాడ మాసం సందర్భంగా పట్టణంలోని వివేకానంద హై స్కూల్ విద్యార్థులు ముందస్తు బోనాల పండుగ సంబరాలు నిర్వహించారు శనివారం మహాలక్ష్మి అమ్మ ఆలయం వద్ద కు డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు ఈ సందర్భంగా చిన్నారులు పోతురాజుల వేషధారణలో అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఒడ్యాటి వేణుగోపాల్ డైరెక్టర్ శ్రీహరి పాఠశాల ఇంచార్జ్ సంధ్య రాణి నటరాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

**బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ**



బెల్లంపల్లి, జూలై5 (వుదయం ప్రతినిధి)ఓటరు నమోదు ప్రక్రియ, సవరణ ను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బూత్‌స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటరు జాబితాలో నకిలీ ఓటర్లు, చనిపోయిన వారిని గుర్తించి తొలగించాలని సూచించారు. 18 ఏళ్లు పైబడిన వారిని గుర్తించి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఫారం 6, 7, 8 ముఖ్యమైనవని వీటిలో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోస్నా, డీటీ కల్పన, ఆర్ ఐ లు పద్మజా, ఏజజొద్దీన్, బిఎల్వో లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి...

**నలుగురు వ్యక్తుల అరెస్ట్ 7200 నగదు రెండు సెల్ఫోన్లో స్వాధీనం...**

కోరుట్ల జూలై 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శివారు సంగెం రోడ్డులోని వ్యవసాయ భూమి వద్ద నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా అట్టి పేకాట స్థావరంపై జగిత్యాల సిసిఎస్ పోలీసులు కురుట్ల పోలీసులు దాడి చేసి అట్టి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7210 2 సెల్ ఫోన్లు సీట్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు

## ఆర్టీసీ నర్సంపేట డిపోలో డీజిల్ ఆధాజేసిన డ్రైవర్లను అభినంధించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ.



నర్సంపేట జూలై 05(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో లో ఇందనం పొదుపు చేసి బెస్ట్ కే ఎం పి ఎల్ అవార్డు పొందిన డ్రైవర్లు అశోక్ రెడ్డి, పీవి రావ్ లను మరియు, బెస్ట్ ఈపీకే తీసుకువచ్చిన కండక్టర్ యాదగిరి లను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ శాలువాతో సన్మానం చేసి నగదు ప్రోత్సాహక బహుమతి అందజేసి ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో డిపో ట్రాఫిక్ సూపర్ వైజర్ నారాయణ, ఆఫీస్ స్టాఫ్ శ్రీనివాస్, ఏ ఎం ఎఫ్ దత్తం, ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు, రవీందర్ మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై మాజీ డిప్యూటీ మేయర్ మార్నింగ్ వాక్...




కుత్బుల్లాపూర్, జులై 5,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ లేక్ వ్యూ కాలనీలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో మాజీ డీప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం కాలనీ వాసులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్లపై చెత్త, డ్రైనేజీ, విధి కుక్కల బెడద, చెత్త సేకరణ సమస్యలను మాజీ డీప్యూటీ మేయర్ కు కాలనీ వాసులు తెలియజేశారు. వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి కాలనీలో చెత్త రోజు రోజు తొలగించాలని అవసరమైతే ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేస్తామని తెలియజేసారు. రోడ్లపై దారికి అడ్డంగా వెహికల్ పెట్టవద్దని పెడితే వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధి కుక్కల గురించి బ్లుక్రాస్ వాళ్లకు సందేశం ఇస్తామని కాలనీలో ఎలాంటి సమస్య ఉన్నానా తన దృష్టికి తీసుకువస్తే నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేక్ వ్యూ కాలనీ వాసులు, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షులను మార్చే మండల అధ్యక్షులపై క్రమశిక్షణ చర్యలు తప్పవు.... కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్

శాలిగౌరారం, జూలై 5, (వుదయం ప్రతినిధి):ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులను మార్చేది లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ అన్నారు.ఒకవేళ పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించి గ్రామ శాఖలను మార్చే సంబంధిత మండల అధ్యక్షులపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని అన్నారు. శనివారం రోజు శాలిగౌరారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ..ఆకారం గ్రామంలో పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించి నూతనంగా గ్రామ శాఖ అధ్యక్షున్ని ఎన్నుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పార్టీ కోసం గత పది సంవత్సరాల కాలంలో ఎన్నో ఇబ్బందులు,ఒడిదుడుకులను సైతం తట్టుకొని పార్టీని అంటిపెట్టుకొని పార్టీ అధికారంలోకి తేవడానికి అహర్నిషలు కృషి చేసిన గ్రామశాఖ అధ్యక్షులను అకారణంగా, పార్టీకి వ్యతిరేకంగా నూతనంగా గ్రామ శాఖ అధ్యక్షులను నియమించడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా శాలిగౌరారం మండలంలో మాత్రమే గ్రామ శాఖలను మార్చడం అనేది అనైతిక చర్య అని ,దీనిని తీవ్రంగా ఖండిస్తూ ప్రస్తుతం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న అధ్యక్షులు యధావిధిగా కొనసాగుతారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు తమ ఇష్టం వచ్చినట్లు కొత్త వారిని నియమిస్తామనే రీతిలో ఒంటెద్దు పోకడ పోతూ వ్యవహరిస్తే ఊరుకునేది లేదని,జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల అధ్యక్షులు ఈ విషయాన్ని గమనించాలని, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,టిపిసిసి పిలుపు మేరకు పార్టీ కోసం పని చేసిన వారికి మాత్రమే అవకాశాలు ఉంటాయి. అదే విధంగా మీనాక్షి నటరాజన్ పర్యవేక్షణలో జిల్లాల వారిగా అబ్బైర్వలను ఎంపిక చేసి కసరత్తులు కొనసాగిస్తున్నారు. కావున రానున్న రోజుల్లో కొత్తగా జిల్లా,మండల,గ్రామ శాఖలను మార్చే ఆలోచన జరుగవచ్చు అప్పటివరకు ఎలాంటి నియామకాలు లేవని పాత వారే కొనసాగుతారని తెలిపారు.

# బావిలో దూకి తల్లి, కూతురు మృతి"



శాలిగౌరారం, జూలై 5, (వుదయం ప్రతినిధి)బావిలో దూకి తల్లి, కూతురు మరణించిన సంఘటన నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని వంగమర్తి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...వంగమర్తి గ్రామానికి చెందిన సాయిని శంకర్ కుమార్తె వాణికి ఎన్నారం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. వాణి మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో తన తల్లి గారి ఊరైన వంగమర్తి గ్రామంలోనే గత కొంతకాలంగా నివాసం ఉంటుంది. ఈమెకు 8 నెల కూతురు కలదు. శనివారం రోజు మధ్యాహ్న సమయంలో వాణి తన కూతురుతో సహా బావిలో దూకి మరణించిందని స్థానికులు తెలిపిన సమాచారం. మృతురాలు వాణి శవం లభించినప్పటికీ ఆమె కూతురి శవం లభించకపోవడంతో రెస్క్యూ టీం సాయంత్రం వరకు గాలింపు చర్యలు చేపట్టాడు. అయినప్పటికీ చిన్నారి ఆచూకీ లభించలేదు.ఈ విషయంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పరమాల వద్దగల జ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**కలెక్టర్ బి.యం.సంతోష్**




(గద్వాల జూలై 5 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ శనివారం జిల్లా కేంద్రంలోని దాదర్పల్లి, పరమాల వద్దగల జ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్యా , మౌలిక సదుపాయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టితో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. అలాగే డార్మెటరీలు, టాయిలెట్లు, మధ్యాహ్న భోజనం తదితర వసతులపై ఆరా తీశారు. అవసరమైన అభివృద్ధి పనులపై అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థులకు మంచి విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ తనిఖీల నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ విద్యార్థుల భద్రత, అభ్యాసం, మౌలిక వసతుల మెరుగుదల కోసం అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చర్యలు చేపడుతూ ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ, బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. విద్యార్థులందరికీ యూనిఫారంతో పాటు పాఠ్య పుస్తకాలు అందేలా చూడాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు

# బస్సు కోసం విద్యార్థులు రోడ్డెక్కారు





గద్వాల జూలై 05 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం కొండాపురం, వెంకటాపురం, ఇర్కిచెడు, గ్రామాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని గాజుల కృష్ణా రెడ్డి డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. గద్వాల రాయచూరు రహదారిపై కొండాపురం స్టేజ్ పై కూడా సమయానికి బస్సులు రావడం లేదని గాజుల కృష్ణరెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు కాలేజీలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొనవలసి వస్తుందని వాపోయరు. ఇలా రోజు జరిగితే ఎలా? అంటూ ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల దగ్గర పాసులు వున్నా ఫలితం లేకుండా పోయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 5 గ్రామాలలో దాదాపుగా 10- నుండి15 వేల జనసాంద్రత కలిగి ఉన్న కనీసం ఒక్క పల్లె వెలుగు బస్సులు రాకపోవడంతో విద్యార్థులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామాలకు తప్పకుండా బస్సు ఏర్పాటు చేయాలని కోరారు.

# గ్రామ కార్యదర్శికి సమ్మె నోటీసు ఇచ్చిన సిపిఎం మండల కార్యదర్శి విజయ్ కుమార్




అలంపూర్ జూలై 05 (వుదయం ప్రతినిధి) రాజోలి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఖాజావలి, గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణయ్యకి ఈనెల 9వ తారీఖున జరిగే దేశ వ్యాప్త సమ్మె సంబంధించి నోటీస్ ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ మండలంలోని అంగన్వాడి, ఆశా వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, హమాలి యూనియన్ కార్మికులు, పంచాయితీ పారిశుద్ధ కార్మికులు ఈ నెల 9వ తారీఖున జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. మానపాడు, వడ్డేపల్లి, రాజోలి మండల సంబంధించిన కార్మికులందరూ శాంతినగర్ పట్టణానికి చేరుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు లక్ష్మన్న, కృష్ణ, రవి, నడిబన్న, తిప్పన్న, బీచుపల్లి, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ మీడియా సలహా మండలి సభ్యుడిగా సీనియర్ జర్నలిస్టు బి.బసవపున్నయ్య

**శుభాకాంక్షలు తెలియచేసిన : ఎన్ జే ఎస్ ఎస్ అధ్యక్షుడు వీరన్న**



అలంపూర్ జూలై 05 (వుదయం ప్రతినిధి)అసెంబ్లీ మీడియా సలహా మండలి సభ్యుడిగా నియమితులైన టీడబ్ల్యూజేఎఫ్? రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు బి.బసవపున్నయ్య ఎన్నికైనందుకు నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు టి. వీరన్న సంతోషం వ్యక్తం చేసి వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ దే విజయం

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య**



పెద్దవంగర, జూలై 5 (వుదయం ప్రతినిధి):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయం అని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. పోచంపల్లి ఎంపీటీసీ పరిధిలోని పడమటి తండా, జయరాం తండా, రాజమాన్ సింగ్ తండాల్లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండేవారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల సమస్యలను పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. రాజీవ్ యువ వికాసం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి యువతను మోసం చేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పి బీఆర్ఎస్ కు పట్టం కట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, రాసాల సమ్మయ్య, వేముల రఘు, సుధగాని రాంమూర్తి, గుగులోత్ పటేల్ నాయక్, ధరావత్ రాజేందర్, కాసాని హరీష్, రమేష్, సోమిరెడ్డి, అనిల్, వేణు, వెంకన్న, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

**జిల్లా కార్యవర్గం ఎంపిక**

**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య**





వరంగల్ జలై5 (వుదయం ప్రతినిధి ) :జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని,ఈ వైఖరిని జర్నలిస్టులు ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయుడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుస్తున్నాజర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. వరంగల్ లోని కెమిస్ట్రీ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లాలో జక్కుల విజయ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన తృతీయ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ప్రజల మద్దతు కోరతామని ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల

జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని ఆయన విమర్శించారు.ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలుమారి గోపాల్, చుంచు అయిలయ్య, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు,

మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, జనగామ జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, సీనియర్ జర్నలిస్టు సాదిక్ పాషా తదితరులతో పాటు వివిధ పత్రికలు,చానళ్ళకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ నూతన కార్యవర్గం ఎన్నిక.


తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా తృతీయ మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జక్కుల విజయ్ కుమార్ (మెట్రో ఈవినింగ్), జిల్లా కార్యదర్శిగా బొట్ల స్వామిదాసు (నవభారత్), కోశాధికారిగా భానోత్ సురేష్ (మెట్రో), ఉపాధ్యక్షులుగా వెల్ది రాజేందర్ (ప్రజాదర్బార్), కుర్మిల్ల దుర్గారావు (మనం), సహాయ కార్యదర్శులుగా బావండ్లపల్లి కిరణ్ కుమార్ (నవతెలంగాణ) గాదం సురేష్ ( మెట్రో), జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామినాదం (మెట్రో), సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాలడుగు సురేందర్ (అక్షిత), అడువ నర్సింగరావు (సూర్య), జాతీయ కౌన్సిల్ సభ్యులుగా బుడిగి మల్లేశం (మనం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ విజయచందర్ రెడ్డి.



పరకాల జులై 5 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రాంచందర్ రావుని హైదరాబాదులో లా కాలేజీ యందు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# టీజిఎస్ ఆర్ టి సి డ్రైవర్లను సన్మానించిన డిపో మేనేజర్.



పరకాల జులై 5 (వుదయం ప్రతినిధి): టి జి ఎస్.ఆర్ టి సి. పరకాల డిపో లో విధి నిర్వహణలో అత్యధికంగా ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు టి.ఆర్.కిషన్ మరియు ఎం.డి చాంద్ పాషాలను డిపో మేనేజర్ శాలువాలతో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ..ఇంధన పొదుపు ద్వారా ఆర్టీసీ సంస్థకి అధిక అభివృద్ధిని మరియు కాలుష్యం తగ్గించడం జరుగుతుందని. ప్రతి ఆర్టీసీ డ్రైవర్ వీరిని ఆదర్శంగా తీసుకుని ఇంధన పొదుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీరు శ్రీమతి రాజశ్రీ,అసిస్టెంట్ మేనేజర్ కృష్ణకుమారి, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ మోయునుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.